విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 19, మార్చి 2024

రంగనాయుడు ఎంపిక పట్ల హర్షం

విశాలాంధ్ర – బనగానపల్లె : డోన్ అసెంబ్లీ స్థానానికి సీపీఐ తరఫున ఎస్ రంగ నాయుడు ఎంపిక చేయడం పట్ల సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో సంజీవులు మాట్లాడుతూ ఆదివారం డోన్ పట్టణంలో జరిగిన సీపీఐ సమావేశంలో డోన్ అభ్యర్థిగా రంగనాయుడుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని పేర్కొన్నారు. రంగ నాయుడు విద్యార్థి దశ నుండి ఏఐఎస్ఎఫ్ లో చురుగ్గా పాల్గొని సీపీఐ చేరి అంచలంచెలుగా ఎదుగుతూ నంద్యాల జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శిగా కొనసాగుతూ రైతు సమస్యల పైన, విద్యార్థుల సమస్యల పైన, ఉద్యోగ సంఘాల సమస్యలపైన, రాజీ లేని పోరాటం చేయడం జరుగుతుందన్నారు. డోన్ నియోజవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ శివ బాలకృష్ణ, బనగానపల్లె ఏఐటీయూసీ అధ్యక్షుడు సుబ్బయ్య, గఫర్ నాయక్, ఆల్ పీరా తదితరులు పాల్గొన్నారు.

కొత్రాయి సర్పంచు టీడీపీలోకి

విశాలాంధ్ర –డోన్ : కొత్రాయి సర్పంచు తేజోమణి వైసీపీని వీడారు.

ఆమె భర్త, అనుచరులు దాదాపు 80 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మండల పరిధిలోని కోత్రాయి సర్పంచు తేజోమణి ఆమె భర్త విజయభాస్కర్‌రెడ్డి కోత్రాయికి చెందిన తిరు నాంపల్లి, గుండాల గ్రామాలకు చెందిన దాదాపుగా 80 కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి,టీడీపీ యువ నాయకులు రాఘవేంద్రరెడ్డిల సమక్షంలో పార్టీ కండువాను కప్పుకున్నారు. సోమవారం సాయి ఫంక్షన్ హాల్లో టీడీపీలో చేరారు. కోత్రాయికి చెందిన సుబ్బారెడ్డి, తిరునాంపల్లికి చెందిన ఆలంకొండ గిరి ప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ డోన్ ఎమ్మెల్యే ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గెలుపు కోసం వైసీపీలో పనిచేశామన్నారు.కానీ వైసీపీ అధికారంలోకి చేపట్టినప్పటికీ తమ గ్రామాల్లో అభివృద్ధి అనేది జరగలేదన్నారు. కష్టపడి పనిచేసే వారికి వైసీపీలో గుర్తింపు లేదన్నారు. గుర్తింపు లేనికాడ ఉండలేమాని,తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామన్నారు.రాబోవు ఎన్నికల్లో కోట్ల గెలుపు కోసం మేమంతా కలిసి కట్టుగా పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోత్రాయి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బావిరెడ్డి, కేశవరెడ్డి, వెంకట్రాం రెడ్డి, సుబ్బారెడ్డి, తలారి ప్రకాష్, తిరునాంపల్లి త్రివర్ధన్‌రెడ్డి, హనుమంతరెడ్డి, బాల వెంకటేశ్వర్‌రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి,గుండాల గ్రామానికి చెందిన హరిబాబు, ప్రసాద్,రామారావు, నాయకులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర – నందికొట్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని సాయి బాబా పేట 17వ వార్డు నందు 40 ఏళుగా ఉన్న డ్రైనేజీ సమస్యను పట్టణ మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి సహకారంతో కల నెరవేరిందని కౌన్సిలర్ అబ్దుల్ రావూఫ్ సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల క్రితం వార్డు పర్యటనలో భాగంగా చైర్మన్ సమస్యలు తెలుసుకుంటున్న తరుణంలో 40 ఏళ్లుగా ఉన్న డ్రైనేజీ సమస్యను ఆయనకు వివరించి తెలియజేయడం జరిగిందన్నారు. తక్షణమే స్పందించిన చైర్మన్ సాధారణ నిధులతో సీసీ, డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా సాయిబాబా పేట 17వ వార్డు నందు వేసవిలో నీటి కొరత ఏర్పడకుండా ముందస్తుగా మంచినీటి బోర్ వేయించడం జరిగిందన్నారు. పట్టణంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధికి వెనుకాడే పరిస్థితే లేదన్నారు. ప్రత్యేక చొరవ తీసుకొని వార్డులో సీసీ, డ్రైనేజీ, మంచినీటి వసతిని ఏర్పాటు చేసినందుకు కౌన్సిలర్ రావు ఫ్, చైర్మన్ సుధాకర్ రెడ్డికి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర –అవుకు: తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్ అన్నారు. సోమవారం అవుకులోని ఆరో వార్డులో ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ నాయక మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎమ్మెల్యేగా మరోసారి బీసీ జనార్ధన్‌రెడ్డి ఎన్నికైతే అవుకు ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జ్ అరుణ్ కుమార్ నాయక్, 60వ బూతు ఇంచార్జ్ అనిల్ కుమార్, నాగార్జున, నరేష్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సిబ్బంది సమయపాలన తప్పనిసరి

విశాలాంధ్ర –రుద్రవరం : సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అలాంటి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ మురళీమోహన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రెండు, మూడు గ్రామ వార్డు సచివాలయాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది తప్పనిసరిగా సమయం పాలన పాటించాలని ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తుకు సత్వర పరిష్కారం చూపే దిశగా సచివాలయ సిబ్బంది మెలగాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అలాంటి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

విధుల అప్రమత్తంగా నిర్వర్తించండి

విశాలాంధ్ర – నంద్యాల: సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినందున ఎన్నికల నిర్వహణ విధులను అప్రమత్తంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి 16 కమిటీల నోడల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనందున నోడల్ అధికారులకు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా చేపట్టేందుకు 16 కమిటీల నోడల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలింగ్ విధుల నిర్వహణకు కాంట్రాక్ట్ సిబ్బంది మినహా ఇంకా ఏదేని శాఖల సిబ్బందిని గుర్తించి మంగళవారం సాయంత్రంలోగా ఇవ్వాలని జిల్లా ట్రెజరీ అధికారులను ఆదేశించారు. అలాగే రాండమైజేషన్ పద్ధతిలో విధులు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేసుకోవాలన్నారు. పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు ట్రైనింగ్ షెడ్యూల్ ను పక్కగా

చాగలమర్రిలో యువకుడి దారుణ హత్య

ఇమాంఉసేన్ (ఫైల్ ఫోటో)

విశాలాంధ్ర –చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రి ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఇమాంఉసేన్ (20) అనే యువకుడిని చాగలమర్రికి చెందిన వరుసకు అన్న అయిన దస్తగిరి అతి దారుణంగా కత్తితో పొడిచి హత్య చేసిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చాగలమర్రి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇన్చార్జ్ ఈవో నాగమణి ఆధ్వర్యంలో బస్టాండు, దినబండ్ల, సంతమార్కెట్ వేలం పాటలను సోమవారం ఏర్పాటు చేశారు. అక్కడికి వేలం పాటల్లో పాల్గొనేందుకు రసూల్ అతని కుమారుడు ఇమాంఉసేన్(20) రూ.30వేలు డిపాజిట్ చేసి వేలం పాటల్లో పాల్గొన్నారు. అదే. వేలం పాటలకు దాయాదులైన అబ్దుల్కాదర్ కుమారుడు దస్తగిరిలు రూ.30వేలు డిపాజిట్ చేసి వేలం పాటల్లో పాల్గొనేందుకు వచ్చారు. వేలం పాటలు నిర్వహిస్తుండగా అబ్దుల్కాదర్ కేవలం డిపాజిట్ చేసిన వారు మాత్రమే ఇక్కడ ఉండాలని వాదనకు దిగారు. అదే క్రమంలో వరుసకు అన్నదమ్ములైన అబ్దుల్కాదర్, రసూల్ మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఘర్షణ పెరిగి పెద్దదవ్వడంతో పంచాయతీ కార్యాలయం నుంచి బయటకు వచ్చిన అబ్దుల్కాదర్ కుమారుడు దస్తగిరి, రసూల్ కుమారుడు ఇమాంఉసేన్ లు ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఘర్షణ పడ్డారు. దస్తగిరి తన దగ్గర ఉంచుకున్న కత్తితో ఇమాం ఉసేన్‌పై దాడి చేయడంతో అక్కడే కుప్పకూలి పోయాడు. వెంటనే స్థానిక కేరళ ఆసుపత్రికి తరలించగా అప్పటికే యువకుడు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న , డీఎస్పీ షర్ఫుద్దీన్, ఆళ్ళగడ్డ రూరల్ సీఐ హనుమంతు నాయక్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.. అబ్దుల్కాదర్, దస్తగిరిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమణయ్య తెలిపారు.

టీడీపీ సానుభూతి పరుడుని హత్య చేసిన వైసీపీ నాయకుడు

ఇటీవలే టీడీపీలో చేరిన రసూల్ కుమారుడు ఇమాం ఉసేన్(20)ను వైసీపీ నాయకుడు దస్తగిరి కత్తితో దాడి చేసి హత్య చేయడం దారుణమని టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్సర్‌బాష తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీకి సంబంధించిన నాయకుడు ధనబలం, అధికార బలంతో రంజాన్ ఉపవాసమున్న ఓ యువకుడిని హత్య చేయడం దారుణమన్నారు. తమకు అడ్డురాకూడదని హత్య చేయడం వారి దౌర్జన్యానికి పరాకాష్ట అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చాక ప్రజల్ని భయభ్రాంతుల్ని చేసి ప్రతిపక్షాలు భయభ్రాంతుల్ని చేసి కట్టడి చేసి వారేదో సాధించాలనుకుంటున్నా రేమో అది సాధ్యం కాదన్నారు. వేలం పాటల వద్దకు ఆయుధాలు తీసుకుని వెళ్లాల్సిన పనేముందని, ఇది ముమ్మాటికీ రాజకీయ హత్యనే అన్నారు. మేము పోలీసు వ్యవస్థను నమ్ముతున్నామని, దయ చేసి పోలీసులు నిష్పాక్షికంగా విచారించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరాడు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి హనీఫ్, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు, నాయకులు మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమాలు పాటించాల్సిందే

విశాలాంధ్ర –డోన్ : అన్ని పార్టీలు ఎన్నికల నియమ, నిబంధనలు పాటించాల్సిందేనని డోన్ ఆర్డీవో డి.మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం డోన్ ఆర్డీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మన రాష్ట్రంలో 4వ విడతలో ఎన్నికలు జరగనున్నాయన్నారు. అయినప్పటికీ మన రాష్ట్రంలో ఎన్నికకోడ్ అమల్లో ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకుల ఫోటోలు , పబ్లిక్ లోవిగ్రహాలకు ముసుగులు వేశామన్నారు.ఏప్రిల్ 18 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. మే 13న ఎన్నికలు ఉదయం 7నుంచి సాయంత్రం 5వరకు జరుగుతాయాని తెలిపారు. కావున అన్ని రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రలోభ పెట్టకూడదని, ఓటరుకు డబ్బులు, బహుమతి లాంటివి ఇవ్వకూడదాన్నారు. ఎవరైనా అలా చేస్తుంటే తమ దృష్టికి తీసుక రావాలన్నారు.రాజకీయ నాయకులు ప్రస్తుతం ప్రచారం చేయాలంటే కూడా అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కె. మాధవ కృష్ణా రెడ్డి ఉన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర– కొత్తపల్లి : ప్రస్తుత సమాజంలో ఉన్న ఆడపిల్లలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ తెలిపారు. సోమవారం మండలంలోని నందికుంటలో ఉన్న పాఠశాలలో బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలకు ఉన్న చట్టాలు అవగాహన చేసుకోవాలన్నారు. లింగ వివక్షత చూపకుండా ఆడపిల్లలను చదివించాలన్నారు. ఆడపిల్లలకు మగపిల్లలతో పాటు సమాన అవకాశాలు కల్పిస్తే ఆడపిల్లల్ని కూడా అన్ని రంగాల్లో ముందుంటారు అన్నారు. ఆడపిల్లలకు వివాహ వయసు వచ్చేవరకు వివాహం చేయకూడదని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వో కృష్ణారెడ్డి, పంచాయతీ సెక్రటరీలు, రాఘవేంద్ర, ప్రసాదు, మహిళా పోలీస్ మోతియా బేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సుధా, సోషల్ వెల్ఫేర్ సంపూర్ణ, అంగన్వాడి కార్యకర్తలు శ్రీదేవి, పద్మావతి, శ్రావణి పాల్గొన్నారు.

రోడ్డు పైనే వారపు సంత- వాహనదారులకు అవస్థలు

విశాలాంధ్ర –వెలుగోడు : ఎవరైనా ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలు తీరుస్తారు. కానీ వెలుగోడులో మాత్రం ప్రజలకు ఇబ్బందులను కలిగించారు. ప్రతి సోమవారం నిర్వహించే వారపు సంత గతంలో రోఖియాభి దర్గా ఎదురుగా గల పంచాయతీ స్థలంలో జరిగేది.కరోన సమయంలో రోడ్డు పైన ఏర్పాటు చేశారు. సంతకు ఉపయోగించాల్సిన స్థలాన్ని గ్రామ పంచాయతీ వ్యవసాయ మార్కెట్ కు బదలాయింపు చేశారు.వ్యవసాయ మార్కెట్ వారు రైతు బజార్ నిర్మించారు. సంత మార్కెట్ కు గ్రామపంచాయతీ ప్రతి ఏడాది వేల%శీ% వేస్తుంది. లక్షల్లో ఆదాయం తీసుకునే గ్రామ పంచాయతీ సంత మార్కెట్ నిర్వహణకు సౌకర్యాలు కల్పించాలి.మరి సంత మార్కెట్ స్థలాన్ని ఎందుకు బద లాయించాల్సివచ్చింది. రైతు బజార్ కు కావాలంటే ఎక్కడైనా స్థలం ఇవ్వవచ్చు. కానీ ప్రజా ప్రతినిధులు తమ స్వార్థం కోసం పంచాయతీ స్థలాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీకి అప్పగించడం ఎంత వరకు సమంజసం.సంత మార్కెట్ ఇక ఎల్లప్పుడూ రోడ్డు పైనే నిర్వహించాల్సిన దుస్థితి.ట్రాఫిక్ జామ్ తో ప్రతి సోమవారం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. ప్రజలారా ఆలోచించండి ప్రజా ప్రతినిధులు ఎంత మేరకు సేవ చేస్తున్నారో.

చేరికలతో టీడీపీ శ్రేణుల్లో జోష్

- వైసీపీకి గుబులు రేపుతున్న చేరికలు
- వైసీపీ అసంతృప్తి నేతలకు గాలం వేస్తున్న టీడీపీ
- సైకిల్ ఎక్కేందుకు సిద్ధమవుతున్న మరింత మంది నేతలు



విశాలాంధ్ర –కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా గ్రామాలలోనెలరోజుల నుండి పలువురు తెలుగుదేశంలో చేరుతుండడంతో ఆ పార్టీలో కొత్త జోష్ కనపడుతున్నది.ఏ పార్టీకి చెందినవారు కొందరైతే, మరికొందరు స్థానిక వైసీపీ నాయకత్వంపై అసంతృప్తితో సైకిల్ ఎక్కుతున్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో వైసీపీకి గట్టిపట్టున్న మండలాల్లో కొలిమిగుండ్ల ఒకటి. వైసీపీ ఆవిర్భావం నుండి ఏ ఎన్నిక జరిగిన మండల ప్రజలు వైసీపీకే పట్టంకడుతున్నారు.అయితేఇటీవల మండలంలో జరుగుతున్న రాజకీయం పరిమాణాలతో వైసీపీ అభిమానులు కలవర పడుతున్నారు. నిత్యం మండలం నుండి టీడీపీలోకి వలసలు కొనసాగుతుండడంతో వైసీపీలో అయోమయం నెలకొంది.ఇటీవల కొలిమిగుండ్లలో భారీఎత్తున ఆయా వర్గాలకు వారు టీడీపీ తీర్థం పుచ్చుకోవడం మరవకముందే,జడ్పీ చైర్మన్ పంచాయతీ పెట్నికోట నుండి పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. తిమ్మనాయునిపేట, అబ్దుల్లాపురం, తోళ్ళమడుగు, నాయునపల్లి, కనకాద్రి పల్లి తదితర గ్రామాల నుండి కూడా చేరికలు జరిగాయి. ఆయా గ్రామాలకు చెందిన పలువురు అసంతృప్తి వైసీపీ నాయకులు,ఇతరులు కూడా టీడీపీలో చేరేందుకు ఆ పార్టీ నాయకుల టచ్‌లోకి వెళ్లినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. టీడీపీ మండల, నియోజకవర్గ స్థాయినేతలతో ఇప్పటికే చర్చించి చేరిక రంగానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది. పలువురు టీడీపీలో చేరేందుకు క్యూ కట్టడంపై మండలంలో చర్చనీయాంశంగా మారింది.ఆయాగ్రామాల వైసీపీ నాయకులలో ఐక్యత లోపించడంతోపాటు, వర్గాలుగా విడిపోవడంతో పాటు పార్టీలో తగిన గుర్తింపు లేదని, నాయకులు కూడా తమను పట్టించుకోవడం లేదన్న అసంపూర్తితోనే సైకిల్ బాట పడుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆయా గ్రామాల నుండి టీడీపీలో చేరుతున్న వారిలో పెద్దగా ప్రాధాన్యతలేని వారని వైసీపీకి ఎలాంటి నష్టం ఉండదన్న వారు కూడా ఉన్నారు.

ఇప్పటివరకు మండలంలో చెప్పుకోదగ్గ వైసీపీ నేతలు ఎవరు పార్టీ వీడలేదని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే తమను గట్టి ఎక్కిస్తాయని వైసీపీ నేతల్లో ధీమా కనబడుతోంది. ఏదేమైనా ఇటీవలే మండలం నుండి పలువురు టీడీపీ తీర్థం పుచ్చుకోవడం చర్చనీయాంశంగా మారింది.

రహదారిపై రాళ్లు మట్టి -ప్రయాణికుల ఇక్కట్లు

విశాలాంధ్ర –బనగానపల్లె : పట్టణంలో ట్రాక్టర్లు టిప్పర్లు అధిక లోడుతో రహదారిపై ప్రయాణిస్తుండంతో రహదారిపై రాళ్లు, మట్టి జారిపడుతున్నది, దీంతో మోటార్ సైకిల్, కాలి నడకన వెళ్లే వాళ్ళు ముక్కున వేలు మూసుకొని ప్రయాణిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో కింద పడిగాయాల పాలవుతున్నారు.సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోకొనసాగుతుందని ప్రజలు, వాహనదారులు చర్చించుకుంటున్నారు.

టీడీపీతోనే బీసీల అభివృద్ధి

విశాలాంధ్ర–ఆత్మకూరు టౌన్ : తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ స్థాయి జయహో బిసి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ బీసీలకు గత టీడీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు, రాబోయే ప్రభుత్వం బీసీలకు ఎన్డీయే కూటమి అందించే సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి వైఫల్యాలను తెలిపారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు రామనర్సయ్య, దగ్గుపాటి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, రవీంద్రబాబు, నాగార్జున, నగరిలక్ష్మి, రూతమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణు గోపాల్, క్లస్టర్ ఇన్చార్జి మల్లికార్జున రెడ్డి, అబ్దుల్లాపురం బాషా, వెంకట్రావ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో..శిల్పాను చంద్ర గ్రహణం పట్టనుందా..!

- క్షేత్రస్థాయిలో ముందుకెళ్తున్న టీటీఆర్ యువసేన
- బిజెపి టిడిపి జనసేన పార్టీలతో పచ్చ జెండా ఎగిరే అవకాశం

వైసీపీని కొంపముంచే ఇద్దరు నేతలు

విశాలాంధ్ర –నంద్యాల రూరల్ : తొందరలో జరగనున్న శాసనసభ మరియు పార్లమెంటు ఎన్నికల్లో (మే 14) వైసీపీ అభ్యర్థి అయిన ప్రస్తుత ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి చంద్రగ్రహణం పట్టనున్నట్లు వైసీపీ గ్రామ నేతలే ఆలోచనలో పడ్డట్లు తెలుస్తుంది. ప్రధానంగా టీటీఆర్ యువసేన వ్యవస్థాపకుడు తాతిరెడ్డి తులసిరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరి గ్రామ గ్రామాన క్షేత్ర స్థాయిలో తెలుగుదేశం పార్టీ విజయవంతం కోసము రాత్రి పగలు అహర్నిశలు శ్రమిస్తూ ఉండడం వల్ల అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తు ఫరూక్ గెలుపు కోసం ముందుకెళ్తున్నారు. కాగా బిజెపి టీడీపీ జనసేన పార్టీల పొత్తుల వల్ల పూర్తిగా నియోజకవర్గంలో టీడీపీకి అదృష్టం కలిసి **'పచ్చ జెండా'**ఎగురవేసేందుకు గెలిచే రోజులు వచ్చాయని కార్యకర్తలు సంబరాల్లో ఉన్నారు. ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డికి వ్యతిరేకంగా ప్రచారం చేసి అసమ్మతి వర్గంగా ముద్ర పడిన భీమవరం గోకుల్ రెడ్డి అను చర వర్గం వైసీపీకి దూరంగా ఉన్నారు.దీంతో శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి చంద్ర గ్రహణం పట్టనున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ప్రధానంగా ఎన్ఎండి ఫరూక్1984 నుండి టీడీపీలో ఉన్నత పదవులు చేపట్టి ఎంతో అనుభవం కలిగి ఉన్న నాయకుడిగా, రాజ కీయ చాణిక్యుడుగా పేరుంది. అలాగే రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసి సౌమ్యుడిగా నియోజకవర్గ ప్రజల్లో ఆదరణ పొందాడు. నేడు నంద్యాల నియోజకవర్గంలో "లోకల్‌బినాన్ లోకల్" ప్రచారం బలపడడంతో టిడిపికి మంచి రోజులు వచ్చాయని ప్రజలు అంటున్నారు.అందువల్ల ఎన్ఎండి ఫరూక్ తప్పనిసరిగా "విజయడంకా మోగిస్తారని ఆశా వహులు ధీమా వ్యక్తం చేస్తు న్నారు. ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి నంద్యాల మండలంలోని పలు గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసి అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఇద్దరు వైసీపీ నేతలకు పలు గ్రామాలను అప్పగించడం జరిగింది. అయితే వైసీపీకి చెందిన ఆఇద్దరు నేతలు తమ కనుసనల్లో రైతునగరం,కానాల, కొట్టాల పుసులూరు,చాపిరేవుల, పాండురంగాపురం,గుంతనాల, మిట్నాల గ్రామాలు తమ అరి చేతుల్లో ఉం డాలనే ఉద్దేశంతో గ్రామాలపై ఆధిపత్యం చెలాయిస్తున్నారు. అందువల్ల గ్రామా లు అభివృద్ధి దిశలో పయనించడం లేదని ఆయా గ్రామాల వైసీపీ కార్యకర్తల నుండి ప్రజల నుండి బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. అందువల్ల నంద్యాల నియోజకవర్గంలోని గ్రామాల ప్రజలు ఎన్నడు లేని విధంగా వైసీపీపార్టీ నుండి టీడీపీలోకి రోజురోజుకు వలసలు పెరిగిపోతున్నాయి. కాబట్టి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎన్ఎండి ఫారుక్ కు అన్ని వర్గాల ప్రజల నుండి మద్దతు లభిస్తుండడంతో టిడిపి విజయం సాధించి నంద్యాల నియోజకవర్గంలో "పచ్చ జెండా" ఎగిరే అవకాశాలు మెండుగా ఉన్నాయని నియోజకవర్గ ప్రజలు చర్చించుకోవడం కొసమెరుపు.ఏది ఏమైనా వైసీపీ,టిడిపి పార్టీల గెలుపు ఓటములు ప్రజల "ఓటు" అనే ఆయుధంతో ఇరు పార్టీల భవిష్యత్తు ముడిపడి ఉన్నయన్నది వాస్తవం..

గరుడ విమాన పల్లకిలో విహరించిన యోగానంద నరసింహస్వామి

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అహోబిలం 46వ పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం ఎగువ అహోబిలంలో జ్వాల నరసింహస్వామి గారుడ విమానంలో శ్రీ యోగానంద నరసింహస్వామి గా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా గారుడ విమానంలో అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం అహోబిల ఆలయ మాడవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి జ్వాల నరసింహ స్వామి హనుమంత వాహనంపై కొలువు దీరాడు. పూజలు నిర్వహించిన అనంతరం భాజా భజంత్రీల హర్షధ్వనుల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు.

దిగువ అహోబిలంలో : : దిగువ అహోబిలంలో సోమవారం ప్రహ్లాద వరద స్వామి హంస వాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత ఉభయ దారుల పూజలు అనంతరం హంస వాహనంపై కొలువుదీరిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి ఆలయ మాడవీధుల గుండా అహోబిలం మఠం వద్దకు చేరుకున్నారు. మఠం వద్ద పీఠాధిపతి స్వామికి పూజలు నిర్వహించారు. రాత్రి ప్రహ్లాద వరదస్వామి సూర్య ప్రభ వాహనంపై కొలువు దీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో జీపీఏ సంపత్, ఓఎస్‌డి శివప్రసాద్, కమ్యూనికేషన్ అధికారి సేతురామన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అహోబిలంలో : పుణ్యక్షేత్రమైన ఎగువ అహోబిలంలో మంగళవారం జ్వాల నరసింహస్వామి ఉదయం శేష వాహనంపై, రాత్రి చంద్రప్రభ వాహనంపై దర్శనం ఇస్తారని కమ్యూనికేషన్ అధికారి సేతురామన్ తెలిపారు. దిగువ అహోబిలంలో ఉదయం గరుడ విమానంపై, రాత్రి హనుమంత వాహనంపై శ్రీ ప్రహ్లాద వరద స్వామి దర్శనం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎన్ని కూటములు పెట్టుకున్న జగన్‌ను ఎవరు ఆపలేరు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : చిలకలూరిపేటలో జరిగిన కూటమి సభ అట్టర్ ఫ్లాప్ అని తాలూకా వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక స్వగృహంలో సోమవారం ఆయన మాట్లాడుతూ టీడీపీ, బిజెపి, జనసేన పార్టీలు కేవలం జగన్మోహన్ రెడ్డిని సీఎం కాకుండా చేయాలని ఆలోచన తప్ప ఆ మూడు పార్టీలు కలసి రాష్ట్రానికి ఏం చేస్తాయో చెప్పలేదన్నారు.వారి వద్ద రాష్ట్రానికి ఉపయోగపడే ప్రణాళిక ఏమీ లేదని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో జగన్ ముఖ్యమంత్రి కాకుండా ఆపడమే ఆ పార్టీల అజెండా అని ఎద్దేవా చేశారు. ఎవరేన్ని ట్రిక్కులు చేసినా, ఎన్ని కూటములు పెట్టుకున్నా జగన్ ను ఎవరు ఆపలేరన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

కోట్లను ఆదరించి గెలిపించండి-కోట్ల చిత్ర

విశాలాంధ్ర–బేతంచెర్ల : డోన్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డిని ప్రజలు ఆదరించి, గెలిపించాలని కూతురు కోట్ల చిత్ర కోరారు. సోమవారం పట్టణంలోని 5,6 వార్డులో బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహాశక్తి, ఏడాదికి ప్రతి రైతుకు రూ.20 వేలు ఆర్థికసాయం,తల్లికి వందనం, బీసీ రక్షణ చట్టం దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, యువగళంతో 20 లక్షల ఉద్యోగాలు, ప్రతినిరుద్యోగి నెలకు 3వేలు అందచేస్తామని అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు.

ఎన్నికల నియమావళికి విరుద్ధంగా రోడ్డు నిర్మాణం పనులు

విశాలాంధ్ర –రుద్రవరం : ఎన్నికల నియమావళికి విరుద్ధంగా సీసీ రోడ్డునిర్మాణ పనులు చేపట్టారని పెద్ద కంబలూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ప్రతాపరెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పెద్దకంబలూరు పంచాయతీ పరిధిలోని గోనంపల్లెలో గడపగడపకు నిధులతో ఎన్నికల కోడ్ వచ్చినప్పటికీ వైసీపీ నాయకులు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారని ఆయన ఆరోపించారు. కేవలం ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించడానికి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని ఆయన ఆరోపించారు. ఎన్నికల నియమాలకు విరుద్ధంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఎన్నికల కోడ్ రాకముందే పనులు చేపట్టాం- పంచాయతీ రాజ్ ఏఈ వెంకటరాముడు

ఎన్నికల కోడ్ రాకముందే పెద్ద కంబులూరు పంచాయతీలోని గొనంపల్లి గ్రామంలో మెటీరియల్ తోలించి పారమేషన్ పనులు చేయించి రోడ్డు పనులు ప్రారంభించామని పంచాయతీరాజ్ ఏఈ వెంకటరాముడు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 19, మార్చి 2024

డోన్ ఎన్నికల బరిలోకి రంగనాయుడు

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : ఉమ్మడి కర్నూలు జిల్లాల లో 2024 సార్వత్రిక ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థులు బరిలో నిలవనున్నారు. కర్నూలు పార్లమెంట్‌తోపాటు ఆలూరు, పత్తి కొండ, ఆదోని, డోన్ నియోజకవర్గాల నుండి బరిలో నిలవా లని పార్టీ అధిష్టానం నిర్ణయించుకుంది.కర్నూలు పార్ల మెంట్ నుండి సీపీఐ సీనియర్ నాయకులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీ.రామచంద్రయ్య, డోన్ నుండి సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎస్ రంగనాయుడు బరిలో నిలవనున్నారు.పత్తికొండ, ఆలూరు, ఆదోని నియోజకవర్గా ల్లో కూడా పోటీ చేయాలని పార్టీ నిర్ణయించుకున్నట్లు తెలు స్తుంది.ఆదివారం నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలో పార్టీ సమావేశంలో రంగనాయుడు బరిలో నిలవాలని పార్టీ తీర్మాణం చేసింది. కర్నూలు జిల్లా కార్యవర్గ సమావేశంలో కర్నూలు పార్లమెంట్‌తోపాటు ఆదోని, ఆలూరు, పత్తికొండ లో పోటీ చేయాలని పార్టీ కార్యవర్గం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఆదోని, పత్తికొండ, ఆలూరు నుండి ఎవరు పోటీ చేయాలనేవిషయం పార్టీ త్వరలో నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తుంది. ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్న సీపీఐ, సీపీఎంలు కర్నూలు జిల్లాలో కర్నూలు పార్ల మెంట్‌తోపాటు ఆలూరు, పత్తికొండ, ఆదోని, డోన్‌లలో సీపీఐ, కర్నూలు అసెంబ్లీకి సీపీఎం పోటీ చేస్తుంది.మిగిలిన స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిచేఅవకాశం ఉంది.

కోడుమూరులో భారీగా కర్ణాటక మద్యం పట్టివేత - స్కార్పియో,బజాజ్ డిస్కవరీ వాహనాలు సీజ్

విశాలాంధ్ర -కోడుమూరు: కోడుమూరు సెబ్ స్టేషన్ పరిధి లోని వెంకటగిరి గ్రామ రహదారిలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా కర్ణాటక మద్యం పట్టుబడినట్లు సెబ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం పట్టణంలోని స్థానిక సబ్ కార్యా లయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ సెబ్ ఎక్స్ ఆఫీషియో అడిషనల్ డైరెక్టర్ అయిన జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్,జిల్లా సెబ్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ నాగరాజు వారి నిరంతర ఆదేశాల మేరకు కర్నూలు సెబ్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెం డెంట్ రవికుమార్ పర్యవేక్షణలో సోమవారం కోడుమూరు సెబ్‌స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేయుచుండగా 81 బాక్సుల కర్ణాటక అక్రమ మద్యాన్ని తరలిస్తున్న స్కార్పియో, ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. కోడు మూరు సెబ్ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు తనకున్న సమా చారం మేరకు సెబ్ జిల్లా అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరిం టెండెంట్ వినోద్ కుమార్,జిల్లా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఏ వేణుగోపాల్, కొడుమూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్సురుద్దీన్, ఎస్సై బాలనరసింహులు సహకారంతో చాకచక్యంగా కర్ణాటక నుంచి వస్తున్న అక్రమ మద్యంతో పాటు 2 వాహనాలు సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితులు ఎ1-ఎరుకల మహీంద్రా, ఎ2-ఎరుకల ముని స్వామిలుగా గుర్తించి అదుపులోకి తీసుకొన్నామని పేర్కొన్నా రు. ఎ1 నిందితునిగా ఎరుకల మహీంద్రా ఎ2గా ఎరుకల మునిస్వామి,ఉల్చాల కి చెందిన బోయ నాయుడుల తోపాటు పోతుగళ్ళు గ్రామానికి చెందిన కరివేముల కిట్టు కలిసి ఒక ఒప్పందం ప్రకారం కర్ణాటక నుంచి అక్రమ మద్యాన్ని రహ స్యాంగా రవాణ చేయడానికి పూనుకున్నారన్నారు. వ్యూహాలకు ప్రతి వ్యూహంతో సమయస్ఫూర్తిగా వ్యవహరించి ఈ కుట్రను విజయవంతంగా చేదించిన ఇన్స్పెక్టర్ యస్ రామాంజనేయు లుకు జిల్లా ఎస్పీ తరపున అభినందనలు తెలుపుతూ, వారి ఆదేశాల మేరకు రివార్డుకు సిఫారసు చేస్తున్నట్లు చెప్పారు. అక్రమ మద్యం రవాణా సప్లై చైన్ కు సంబంధించి విచారణ చేసి అక్రమ మద్యం ముఠా వెనుకనున్న వాళ్ళను కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సెబ్ అధికారులు తెలిపారు.మొత్తం 81 బాక్సుల ఒరిజినల్ ఛాయిస్ విస్కీ 7776 టెట్రా పాకెట్లు,సుమారు 700 లీటర్లు లిక్కర్ పట్టుబడినట్లు చెప్పారు.మద్యం విలువ సుమారు రూ.4,90,000/-లు,వాహనాలు విలువ రూ.2,75,000లు మొత్తం సీజ్ చేసిన ఆస్తులు విలువ రూ.7,65,000 లు ఉం టుందని వివరించారు.మహీంద్రా స్కార్పియో ఏపీ 16 బిటి 9789, రిజిస్ట్రేషన్ లేని ద్విచక్రవాహలను సీజ్ చేసినట్లు చెప్పారు. రానున్నఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఒత్తిళ్లకు లోన వ్వ కుండా అక్రమ మద్యం పైన సెబ్ దాడులను నిర్వహిస్తూ వస్తోందన్నారు. ఇకపై దాడులు మరింత ఉదృతం చేస్తూ అక్రమ మద్యాన్ని అణచివేయడం జరుగుతుందని సెబ్ అధికారులు తెలిపారు.కేసులో మాచపురం గ్రామానికి చెందిన ఎరుకల మహేంద్ర,ఎరుకలచెరువు గ్రామానికి చెందిన ఎరుకల మునిస్వామి, ఉల్చాల గ్రామానికి చెందిన గడ్డం నా యుడు, పోతుగల్లు గ్రామానికి చెందిన బోయ కిట్టు, ఎరుకల చెరువు గ్రామానికి చెందిన ఎరుకల వెంకటేష్,ఎరుకల శ్రీను, అగవేలి ఎరుకల కృష్ణ అనే నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లు,ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు తప్పవు

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వా లంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎన్నికల ప్రచారంలో వాలంటీర్లు పాల్గొంటే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధుల నుండి తొలగించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.. ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇలాంటి ఫిర్యా దులు ఏవైనా ఉంటే కర్నూలు జిల్లా టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 77 55 కు కానీ, కాల్ సెంటర్ : 08518-220125 నెంబర్లకు ఫోన్ చేసి తెలియచేయవచ్చని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

వైసీపీకి భారీ షాక్- విష్ణు సమక్షంలో టీడీపీలోకి

విశాలాంధ్ర–సి.బెళగల్ : సి.బెళగల్ మండలంలో అధికార పార్టీ వైసీపీకి మరో భారీ షాక్ తగిలింది. మండ ల జడ్పిటిసి గిరి జోన్ మరియు తి మ్మందొడ్డి గ్రామా ల వైసీపీ నాయకు

లు కార్యకర్తలు కర్నూలు జిల్లా నాయకుడు డి.విష్ణువర్ధన్‌రెడ్డి, నియో జకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి ఆధ్వర్యంలో సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ డి.విష్ణువర్ధన్ పార్టీ కండువా లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నన్ను నమ్మిపార్టీలోకి వచ్చిన కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీలో చేరిన సి.బెళగల్ జడ్పిటిసి గిరి జోన్ మాట్లాడుతూ కోడుమూరు నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే ఒక విష్ణువర్ధన్ రెడ్డి తోనే సాధ్యమని,పార్టీలో చేరడం జరిగిందన్నారు. బొగ్గుల దస్తగిరని అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవడమే తమ ధ్యేయ మన్నారు. వింగ్ యూత్ లీడర్ తిమ్మందొడ్డి సూరి, తిమ్మందొడ్డి ఎంపీపీ స్కూల్ చైర్మన్ మధు, కొండాపురం ప్రసాదు, ఎల్లప్ప, తిమ్మం దొడ్డి చిన్న మిన్నల్లా, దస్తగిరి, వెంకటేష్, ముని, లక్ష్మన్న, శేషు, శీను, పి.లక్ష్మన్న తదితరులున్నారు.

ప్రశాంతంగా పది తరగతి పరీక్షలు

విశాలాంధ్ర–తుగ్గలి: మండల వ్యాప్తంగా సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల కేంద్ర మైన తుగ్గలిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 200 మంది విద్యా ర్థులకు గాను 184 మంది హాజరుకాగా,16 మంది పరీక్షకు గైహాజరు అయ్యారని,అదేవిధంగా నోవీ పాఠశాల యందు 123 విద్యార్థులకు గాను121మంది హాజరు కాగా ఇద్దరూ పరీక్షకు గైహాజరయ్యారని, జొన్న గిరి హైస్కూల్ 181 మంది విద్యార్థులకు గాను 177 మంది విద్యార్థులు హాజరుకాగా నలుగురు గైహాజరయ్యారని, పెండేకల్ ఆర్ఎస్ హైస్కూల్ నందు 161 మంది విద్యార్థులకు గాను 160 మంది హాజరు కాగా, ఒకరు పరీక్షకు గైహాజరయ్యారని విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు తెలి పారు.మండల వ్యాప్తంగా 665 మంది విద్యార్థులకు గాను 642 మంది పరీక్షకు హాజరు కాగా,23 మంది పరీక్షకు గైహాజరయ్యారని ఆయన తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఎంఈవో తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మల్లికార్జున, జొన్నగిరి ఎస్సై రామాంజనేయులు తమ పోలీస్ సిబ్బందితో కలిసి 144 సెక్షన్ ను అమలు చేసి పరీక్షను పకడ్బందీగా నిర్వహించారు.

810 మంది విద్యార్థుల గైర్హాజరు

విశాలాంధ్ర -కర్నూలు ఎడ్యుకేషన్ : కర్నూలు జిల్లాలో పది తరగతి పరీ క్షలు ప్రారంభమయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ సోమ వారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 33,144 మంది విద్యార్థి ,విద్యార్థులు రెగ్యులర్ మరియు ప్రైవేటు దరఖాస్తు చేసుకోగా మొదటి రోజున పరీక్షలు 32, 334 ఉంది విద్యార్థినిలు హాజరు అయ్యారని వారు తెలిపారు. 810 మంది విద్యార్థి విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈపరీక్షలను పరిరక్షించ డానికి జిల్లాలో డీఎల్ఓ 8 పరీక్ష కేంద్రాలను కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి వారు 2 పరీక్ష కేంద్రాలను,ఫ్లయింగ్ స్క్వాడ్లు, 7 పరీక్ష కేంద్రాలు మరియు సిట్టింగ్ స్క్వాడ్లు 44 సెంటర్లను పరివేక్షించారని ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు.



గోనెగండ్ల: మండల కేంద్ర మైన గోనెగండ్ల లో పది పరీక్షలకు సంబంధించి 4 సెంటర్లు ఏర్పాటు చేశారు. సోమవారం మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరి గాయి. మొదటిరోజు తెలుగు పరీక్షకు స్థానిక బస్టాండ్ స్కూల్,హై స్కూల్ లో-2 సెంటర్లు, కస్తూర్బా పాఠశాలలో పరీక్షా కేంద్రాల్లో 720 విద్యా ర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 697మంది విద్యార్థులు పరీక్షలకు హాజ రయ్యారని ఎంఈవో నీలకంఠ తెలిపారు.23 మంది గైర్హాజరయ్యారనీ ఎంఈవో నీలకంఠ తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టికెట్ నెంబర్లను విద్యార్థులు సరిచూసుకొని వారి గదుల్లోకి వెళ్లి పరీక్షలు ప్రారంభించారు. సీఐ రామకృష్ణయ్య పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

హొళగుంద: జిల్లా పరిషత్ హై స్కూల్ , ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సోమవారం పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 183 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగ 166 మంది విద్యార్థులు పరీక్షకులు హాజరయ్యారని మిగిలిన 17 మంది పరీక్షలకు గైర్హారయ్యారని పరీక్షల చీఫ్ ఆఫీసర్ ఎన్.మల్లికార్జున గౌడ్ తెలిపారు. హైస్కూల్ సెంటర్లో 192 మంది విద్యార్థులు పరీక్షలకు హాజ రు కావాల్సి ఉండగా 185 మంది విద్యార్థులు హాజరయ్యారని ఏడుగురు గైర్హాజర్యారని పరీక్షల చీఫ్ ఆఫీసర్ కబీర్ సాబ్ పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎస్సై పెద్దయ్య నాయుడు పోలీస్ బందోబస్తు నిర్వహిం చారు. విద్యార్థులకు తాగునీరు, విద్యుత్తు సరఫరాను అధికారులు అందిం చారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని నియమించారు. ఎల్లార్తి, సులువాయి, గజ్జహళ్లి, హెబ్బటం, కేజీబీవీ జడ్పీ హైస్కూల్ విద్యార్థులు హొళగుంద సెంటర్లకు వచ్చి పరీక్షలు రాశారు. గ్రామాల నుండి వచ్చే విద్యార్థులు ఆటోలో ద్వారా పరీక్షలకు హాజరయ్యారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పంచాయతీ కార్యదర్శి విఫలం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరిం చడంలో పంచాయతీ కార్యదర్శి దస్తగిరి పూర్తిగా విఫలం చెందారని సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్ విమర్శించారు. సోమవారం మండల కేంద్రమైన పెద్దకడ బూరులోని స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో తాగు నీటి సమస్య, డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ప్రజలకు తాగునీటిని శుద్ధిచేసి సరఫరా చేయాల్సి ఉం డగా, శుద్ధి చేయకుండానే నేరుగా సరఫరా చేస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సమస్యల గురించి పంచాయతీ కార్యదర్శిని అడిగితే గ్రామ సర్పంచ్ పై నెట్టి వేస్తున్నారని ఆరోపించారు. కేవలం సమయాన్ని వృథా చేస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. గ్రామం లో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయని, కాని సమస్యల పట్ల పర్యవేక్షణ చేసింది శూన్యమని తెలి పారు.3 నెలల కోసారి గ్రామ సభ నిర్వహించాలని, ఎప్పుడు నిర్వహిస్తారో తెలియడం లేదన్నారు. పంచాయతీకి వచ్చే నిధులను వార్డు సభ్యులకు తెలియ జేసి వాటిని దేనికోసం ఖర్చు చేయ్యాలో సమావేశంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా అలాంటిదేమి జర గడం లేదని విమర్శించారు.

ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి దస్తగిరికి పలుమార్లు విన్నవించినా సమస్యలను పరిష్క రించడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ఎంపీడీఓ స్పందించి పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసి వేరే పంచాయతీ కార్యదర్శిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, శ్రీరాం, తిక్కన్న, ఈరన్న, బిఎంకేయు నాయకులు చంద్ర, నల్లారెడ్డి, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

వేసవికి సేద తీరుతున్న పిల్లలు

విశాలాంధ్ర–హొళగుంద : మండలంలో వేస వి తాపం రోజురోజుకు పెరుగుతుండటంతో సోమవారం పిల్లలు జలకళలాటాలాడారు. మంచినీటి ట్యాంకులు వృధాగా పోతున్న నీటి వద్ద పిల్లలు కేరింతల కొడుతూ స్నానాలు చే శారు. అలాగే ఎల్ఎల్‌సి దిగువ కాలువ యువ కులు పిల్లలు ఈదుతూ సేద తీరారు. జన స మూహం రద్దీ ఉన్నచోట పంచాయతీ అధికా రులు చలువ పందిర లను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రలు ఏర్పాటు చేయాలని కోరారు.

మాధ్యమాలొచ్చే ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించాలి- జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన

విశాలాంధ్ర- బ్యూరో కర్నూలు : ఆయా మాధ్య మాల ద్వారా ఎన్నికలకు సంబంధించి వచ్చే ఫిర్యా దులపై త్వరితగతిన స్పందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా జి.సృజన పేర్కొన్నారు. సోమవారం సాధారణ ఎన్నికల-2024 నిర్వహణలో భాగంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఏంసీ ఏంసీ సెల్, జిల్లా స్థాయి కమ్యూనికేషన్ కంట్రోల్ రూం ను తనిఖీ చేశారు. కమ్యూనికేషన్ సెంటర్‌లో సంబం ధిత అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంసీఎంసి సెల్ లో ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియాల్లో వచ్చే పెయిడ్ న్యూస్ పరిశీలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు..ఇందుకు సంబంధించి రిజిస్టర్‌లు నిర్వహించాలని రోజు వారీ నివేది కలు తయారుచేయాలని సూచించారు..అలాగే ఎలక్ట్రానిక్ మీడియా,సోషల్ మీడియాల్లో రాజకీయ ప్రకటన లకు ఏంసీ ఏంసీ అనుమతి తప్పని సరని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా కమ్యూనికేషన్ కంట్రోల్ రూం లో ఓటర్ హెల్ప్ లైన్ నంబర్ 1950, టోల్ ఫ్రీ నెంబర్, ల్యాండ్‌లైన్ నెంబర్, వాట్సాప్ నంబర్, టీవీ స్ట్రోలింగ్, సోషల్ మీడియాల ద్వారా ఫిర్యాదులు వస్తాయని, ఫిర్యాదులు రాగానే సంబంధిత ఫార్మాట్ లలో రూపొందించి మెయిల్ ద్వారా సెక్టర్ అధికా రులు, సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిష నర్లు, రిటర్నింగ్ అధికారులకు పంపించాలని కలెక్ట ర్ ఆదేశించారు.డీఆర్వో మధు సూధన్‌రావు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘన లేదా ఇతర ఫిర్యాదుల స్వీకరణ

కోడ్ ఉల్లంఘన లేదా ఇతర ఫిర్యాదులను వివిధ మాధ్యమాల ద్వారా స్వీకరిం చడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఒక ప్రకటనలో తెలిపా రు. కోడ్ ఉల్లంఘన లేదా ఇతర ఫిర్యా దులు సి-విజిల్ యాప్ లో కానీ, హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ : 1950 కు కానీ, కర్నూలు జిల్లా టోల్ ఫ్రీ నెంబర్ : 1800 425 7755 కు కానీ, కాల్ సెంటర్ : 08518-220125 కు కానీ, ఎంసీసీ మెయిల్ ఐడీస్‌లకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు చేసే వారు డీఐ పీఆర్వో కర్నూలు ట్విట్టర్ అకౌంట్‌కు ఫిర్యాదును ట్యాగ్ చేయవచ్చని జిల్లా కలె క్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎలక్ట్రానిక్, సోషల్ మీ డియా ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా కంట్రోల్ రూం ద్వారా పరిశీలించి, తద్వారా తగిన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

కన్నుల పండుగగా గురు సుబ్బారుడా రథోత్సవం

విశాలాంధ్ర -కోసిగి : స్థానిక రంగప్పగట్టు వద్ద వెలసిన గురు సుబ్బారుడా రథో త్సవం సోమవారం అశేష జనవాహిని మధ్య, కనుల పండుగ జరిగింది. ఆలయ కార్యదర్శులు మఠం చంద్రప్ప, బొంబా యి దయా,ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం నుంచి ఫల,పుష్ప అలంకరణ వంటి ప్రత్యేక పూజలు చేశారు. 61వ రథోత్సవాన్ని పురస్కరించు కొని స్వామివారిని దర్శించుకోవడానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. వేకువజాము నుంచి స్వామి వారికి జలాభిషేకం, పంచామృతాభి షేకం, ఫల, పుష్ప అలంకరణ, వెండికవచ అలంకరణ, ప్రత్యేకపూజలు చేశారు. సాయంత్రం ఆలయం నుంచి పెండేకల్లు. ఆంజనేయస్వామి దేవాలయం వరకు పల్లకి ఉత్సవం నిర్వహించారు. ఉత్సవ మూరిని మేళ తాళాలు, డప్పు వాయిద్యా లతో ఊరేగించారు. అనంతరం రథోత్స వం లాగుతారు. రథోత్సవం తరువాత భవిష్య వాణి భక్తులకు వినిపిస్తారు. ఆలయ ప్రాంగణంలో గురుపూజ,అన్నదాన కార్యక్రమం చేశారు. స్వామివార్లను టీడీపీ-వైసీపీ నాయకులు దర్శించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జర గకుండా ఎస్సై సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

దేవర మహోత్సవం

క్రిష్ణగిరి : మండల పరిధిలోని ఎర్రబాడు గ్రామంలో పెద్దమ్మ, కర్రెమ్మ మారమ్మ దేవ తల దేవర మహోత్సవమును నిర్వహిస్తు న్నట్లు గ్రామ పెద్దలు సోమవారం తెలిపా రు. గ్రామ పెద్దల వివరాల మేరకు నేడు గ్రామంలో స్వస్తి శుభకృత నామ ఫాల్గుణ మాస శుద్ధ దశమి సందర్భంగా గ్రా మంలో భక్షాల పండుగ ఉంటుందన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి విగ్ర హాల ఊరేగింపు ఉంటుందన్నారు మధ్యాహ్నం 4 గంటల నుండి పోతులను ఊరే గిస్తారన్నారు. బుధవారం తెల్లవారుజామున పోతులను దేవతలకు బలి ఇవ్వడం జరుగుతుందని వారన్నారు. బాన కుండలతో దేవతలకు నైవేద్యం సమర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామస్తులు భక్తులు కార్యక్రమాలకు హాజరై పూజలో పాల్గొని దేవతలకు మొక్కుబడులు తీర్చుకోవాలని వారు తెలిపారు.

నేటి నుండి సయ్యద్ హజరత్ గోకర మయ్య స్వాముల వారి ఉరుసు మహోత్సవాలు

విశాలాంధ్ర–సి.బెళగల్ : నేటి నుండి నుండి సయ్యద్ హజరత్ గోకార మయ్య స్వాముల వారి ఉరుసు మ హోత్సవాలు ప్రారంభం కానున్నట్లు శరత్ కుమార్ తెలిపారు. సి బెళగల్ మండల పరిధిలోని బూరాందొడ్డి గ్రామంలో వెలసిన సయ్యద్ హజరత్ గోకారమయ్య స్వాముల వారి ఉరుసు మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి నట్లు ఆయన తెలిపారు.19న గంధం, 20న ఉరుసు, 21న జియారత్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించ నున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. మంగళవారం తెల్ల వారు జామున ఆనవాయితీ ప్రకారం కిరణ్‌కుమార్ ఇంటి నుండి గంధం తీసుకొని గోకారమయ్య స్వాము ల వారి దుర్గా దగ్గరకు తీసుకెళ్లి స్వామివారికి గంధం అశేష భక్తుల జన సందోహం మధ్య సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ స్వామివారిని దర్శించుకు నేందుకు మండ లపరిధిలోని గ్రా మాలే కాక గోనె గండ్ల, ఎమ్మిగ నూరు, గూడూ రు తదితర మం డలాల నుండి సుదూరప్రాంతాల నుండి కూడా స్వామి వారిని దర్శించు కునేందుకు భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని మొక్కులు తీర్చుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కడియాల శరత్ కుమార్ మరియు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ ఉరుసు ఉత్సవాల కొరకు స్వామివారి దర్గాను వివిధ రకాల రంగురంగుల విద్యుద్దీపాలతో ముస్తాబు చేయడం జరిగింది.

బార్ అసోషియేషన్‌కు ఏడు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర- పత్తికొండ: బార్ అసోసియేషన్ ఎన్నికలకు సోమవారం 7 నామినేషన్లు దాఖ లు అయినట్లు బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి మైరాముడు తెలిపారు.అధ్యక్ష స్థానా నికి మూడు నామినేషన్లు,మిగిలిన పోస్టులకు ఒక్కొక్క నామినేషన్,దాఖలు అయినట్లు ఆయన తెలిపారు. 19వతేది మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ప్ర క్రియ ముగుస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారులు వై.మధు బాబు, బి.ప్రసాద్‌బాబు, న్యాయవాదులు తది తరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

విశాలాంధ్ర–సి.బెళగల్: మండల కేంద్రమైన సి.బెళ గల్‌తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామా ల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన పది పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 1,095 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, 1,068 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 27 మంది గైర్హాజరైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

పెద్దకడబూరు: పెద్దకడబూరులో సోమవారం ప్రారం భమైన పది పరీక్షలకు 28 మంది విద్యార్థులు గైర్హా జరైనట్లు మండల విద్యాధికారులు సువర్ణ సునియం, రామ్మూర్తిలు విలేకరులకు తెలిపారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో 225 మంది విద్యార్థులకు గాను 210 మంది,ఆదర్శలో 204 మందికి 195 మంది, కస్తూ ర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో 83 మంది వి ద్యార్థులకు గాను 79 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయినట్లు వారు పేర్కొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించకపోతే చర్యలు

విశాలాంధ్ర–హొళగుంద : పార్లమెంట్, అసెంబ్లీ సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ అమల్లో ఉన్నందున ఎన్నికల నిబం ధన పాటించకపోతే చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్ పేర్కొన్నారు. సోమవారం రైతుభరోసా, వైయస్సార్ హెల్త్ క్లిని క్, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం, ఎరువులు రసాయనిక అంగళ్ళ వద్ద వేసిన ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, ఇతర రాజకీయ నాయకుల ఫోటో లున్న బ్యానర్లను సిబ్బంది ద్వార తొలగించారు. కర్ణాటక నుండి అక్రమరవాణా జరగకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు అన్ని వసతులు కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామ అధి కారులతో పాటు మండల అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని,ఎవరికి ఎలాంటి మినాయింపు ఉండదని స్పష్టం చేశారు. డిప్యూటీ తహశీల్దార్ వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ వినోజ్ కుమార్, వీఆర్వో నాగరాజ్ పాల్గొన్నారు.

పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే ఇంటికే

విశాలాంధ్ర–క్రిష్ణగిరి: పది పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్షల్లో చీటీలు తీసు కొచ్చి మాస్ కాపాయింగ్‌కు పాల్పడితే వారిని డిబార్ చేసి ఇంటికి పంపుతా మని జిల్లా విద్యాధికారి శ్యామూల్ హె చ్చరించారు. సోమవారం మండల కేం ద్రమైన క్రిష్ణగిరి జిల్లా పరిషత్ పాఠశా లలో జరుగుతున్న ఓపెన్ ఇంటర్ పరీక్ష కేంద్రాలు ఆయన పరిశీలిం చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉదయం పది పరీక్షల్లో జిల్లా వ్యాప్తంగా 162 సెంటర్లు నియమించామన్నారు. అందు లో 37,081 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. 61 మంది సిట్టింగ్ స్క్వాడ్‌ను 7 మంది ఫ్లయింగ్ స్క్వార్డును నియమించినట్లు ఆ యన తెలిపారు. మధ్యాహ్నం నుండి ఓపెన్ ఇంటర్ పరీక్షలు నిర్వ హిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా 21 సెంటర్లను ఏర్పాటు చేసామన్నారు. అందులో 3742 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తు న్నారని ఆయన తెలిపారు. 21 సెంటర్లలో సిట్టింగ్ స్క్వార్డును అలాగే ఐదుగురు ఫ్లయింగ్ స్క్వార్డును నియమించామన్నారు. విద్యార్థుల ప్రశాం తంగా పరీక్షలు రా యాలన్నారు. ఇన్సులేటర్లు విద్యార్థుల దగ్గర చీటీలు ఉంటే తీసుకోవాలన్నారు విద్యార్థులకు ఎవరు కూడా టీచర్స్ సహకరిం చకూడదని ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర -పత్తికొండ: పట్టణంలోని పది పరీక్ష కేంద్రం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల దగ్గర మైత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు రామ్మో హన్ మాట్లాడుతూ ఎండ వేడిమి నుండి విద్యార్థులు ఉపశమనం పొం దేందుకు తమ వంతు బాధ్యతగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు పరీక్షల పట్ల ఒత్తిడికి గురికాకుండా మంచి ఉత్తీ ర్ణత ఫలితాలు సాధించాలన్నారు.

ఎన్నికల ప్రశాంతతకు అందరు సహకరించాలి

విశాలాంధ్ర–జిల్లా పరిషత్తు: ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు

అందరూ సహ కరించాలని జి ల్లాప్రజలకు ఎ స్పీ విజ్ఞప్తి చేశా రు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛ గా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యం త్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని కర్నూలు, ఆదోని సబ్ డివిజన్‌లలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయిధ బలగాలైన **'సశస్త్ర సీమా బల్'** సిబ్బందితో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు.పందిపాడు, ఇందిరమ్మ కట్ట, ఓల్డ్ కల్లూరుల్లో కేంద్ర సా యుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు.పూలబజార్, బండిమెట్ట, చత్రభాగ్, గనిగల్లి, పెద్ద రంగరాజు స్ట్రీట్, చిత్తారీ విధి, రాంబోట్ల దేవాలయం, గడ్డ స్ట్రీట్, జమ్మిచెట్టు, కమెలా, పెద్ద పడఖానా లలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. హాలహర్వి పోలీసుస్టేషన్ పరిధిలోని నిత్రావతి, చింతకుంట, మల్లి కార్జునపల్లె గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి హాలహర్వి పోలీసులు కవాతు నిర్వహించారు. ఆదోని ఒకటో పట్టణ పోలీసు స్టేష న్ పరిధిలోని అమరావతినగర్, రామ్‌నగర్, పైకొట్టాల, కింది కొట్టా లలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర -గోనెగండ్ల: విద్యుదా ఘాతంతో కుర్వ అయ్యస్వామి (42) మృతి చెందినట్లు సీఐ రామకృష్ణయ్య తెలిపారు.పోలీసులు అందిం చిన సమాచారం మేరకు గోనెగండ్ల మండల పరిధిలోని చిన్నమర్రివీడు గ్రామానికి చెందిన అయ్యస్వామి (42) గ్రామంలో చెరుకు రసం బండి ఉండటంతో కుర్వ అయ్యస్వామి చెరుకు రసం త్రాగడానికి వెళ్లి అక్కడ చెరకు రసం బండికి విద్యుత్ మోటారు వద్ద తీగ ఉంది.ఆతీగను పట్టుకోవడం తో ప్రమాద శాత్తు కుర్వ అయ్యస్వామి కరెంట్ షాక్ తగిలి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అలాగే కుర్వ అయ్యస్వామి కి భార్య, ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు,కలరు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామ కృష్ణయ్య తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 19, మార్చి 2024

నీటి కోసం అలమటిస్తున్న... మూగజీవాలు

విశాలాంధ్ర- కల్లూరు : నీటి కోసం మూగజీవాలు అలమటిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడనె ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కోట్ల నిధులు వేచించి పొదుపు మహిళలు మరింత అభివృద్ధి చెందాలనే దృఢ సంకల్పంతో దేశంలోనే ఎక్కడలేని విధంగా కల్లూరు మండలంలోని తడకనపల్లి గ్రామంలో పశువుల హాస్టల్లో నిర్మించాలని కోట్ల నిధులు వేచించి భవనాలు, పచ్చి గడ్డి, విద్యుత్ సరఫరా, రహదారి నిర్మాణం, పాడి పశువుల పంపిణీ తదితర రకాలుగా సౌకర్యాలు కల్పించి పశువుల హాస్టల్ ను గత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 98 లక్షలు ఖర్చు చేసి హాస్టల్ భవనాన్ని అన్ని అంగులతో రూపుదిద్ది పొదుపు మహిళలకు నిర్వహణ అప్పగించారు. అయితే నాటి నుండి నేటి వరకు హాస్టల్ నిర్వహణ పొదుపు మహిళలకు అప్పగించడం తో పొదుపు మహిళల మధ్య మనస్పర్ధలు తీవ్రమై వాటి నిర్వహణ అధికారం కోసం పోటీపడుతూ నువ్వా నేనా అంటూ రోజురోజుకు హాస్టల్ నిర్వహణనను పట్టించుకోకుండా గాలి వదిలేయడంతో కొంతమంది మహిళలు ఉన్న అవకాశాలను వదులుకోవడం ఇష్టం లేక గతంలో పెండింగ్ లో ఉన్న విద్యుత్ బిల్లును జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కొంత సొమ్మును చెల్లించి విద్యుత్ కనెక్షన్ తిరిగి పొంది నిర్వహణ యధావిధిగా కొనసాగించుకుంటున్నట్లు మహిళలు పేర్కొన్నారు. వాటి నిర్వహణ భారంగా ఉన్న పాడి పశువులను హాస్టల్లో ఉంచి పెంచి పోషించు కుంటు వస్తున్న తరుణంలో గత నెల రోజుల క్రితం విద్యుత్ అధికారులు పశువుల హాస్టల్ విద్యుత్ బిల్లు దాదాపు రూ. 20 లక్షల పైగా పెండింగ్ ఉందని చెల్లించే వరకు కనెక్షన్ ఇచ్చేది లేదంటు ఉన్న కనెక్షన్లు తొలగించడంతో చేసేదేమీ లేక మహిళలు పాడిపశువులకు నీటిని ట్రాక్టర్ల సహాయంతో వ్యవసాయ బోరుబావుల దగ్గర నుండి తరలిస్తూ జీవాలకు దాహార్తిని తీర్చుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒక టిప్పు ట్రాక్టర్ నీటిని సరఫరా చేసేందుకు రూ. 1200 రూపాయలు ఖర్చవుతుంది నిత్యం మూడు ట్యాంకర్లు రూ. 3600 ల రూపాయలు ఖర్చు అవుతునట్లు మహిళలు వాపోతున్నారు. ఒకపక్క తడకనపల్లె గ్రామంలో పొదుపు మహిళలు స్వయంకృషి పై ఆధారపడి పాడి పశువులు పెంచి పోషించి పాలన దిగుమతి చేసి వాటి ద్వారా పాలకోవా తయారుచేసి పాలకవ్వను గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు గుర్తింపు తీసుకొచ్చారు. అంచలంచలుగా ఎదుగుతూ వారి పొదుపు బాటే జీవన బాటగా మార్చుకొని ప్రభుత్వాల సైతం తమ గ్రామం వైపు చూసే లాగా వారి ఎదుగుదలను చూపిన మహిళల జీవితాలలోకి రాజకీయమనె మహమ్మారి ప్రవేశించడంతో గ్రామంలోని మహిళలు కొన్ని వర్గాలుగా ఏర్పడి ఆయా పార్టీలకు చెందిన రంగులు పూసుకుని వారు ఎదుగుదలను పూర్తిస్థాయిలో విస్మరించుకొని పార్టీల వైపు మక్కువ చూపడమే హాస్టల్ నిర్వహణ భారంగా మారడానికి ప్రధాన కారణం అయిందని గ్రామంలోని మహిళలు చర్చించుకోవడం శోచనీయం. దశాబ్దాలుగా ఐకమత్యంతో ఉండి పొదుపు గ్రూపుల్లో రూపాయి రూపాయి పోగు చేసుకుని పొదుపు బాట పట్టి వారి జీవన బాట వేసుకొని నేడు దేశస్థాయిలోనే తడకనపల్లె గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన మహిళలు గత వారంలో జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో తడకనపల్లె గ్రామానికి చెందిన ఓ మహిళ ఫోన్లో కూడా మాట్లాడి వారి జీవన బాటపై వారి స్వయంకృషిపై చర్చించినట్లు తెలిపారు. ఈ విషయంపై సంబంధి జిల్లా ఉన్నతాధికారులకు ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని పాడి పశువులు హాస్టల్లో ఉంచాలంటే నిర్వహణ భారం ఎక్కువగా అవుతుందని ఇప్పటికే అనేక మంది పొదుపు మహిళలు వారికి ఉన్న పాడిపశువులను విక్రయించుకుని వెళ్లిపోయినట్లు తెలుస్తుంది. హాస్టల్లో 300 పశువుల వరకు పెంచి పోషించుకునేందుకు అన్ని వసతులు ఉన్నాయని అందులో పాడిపశులు ఒకవైపు దూడలు మరోవైపు వట్టి పశువులను మరోవైపు ఉంచుకోవడంతో పాటు వాటికి పచ్చి, ఎండు గడ్డి బేర్లను ఏర్పాటు చేసుకునేందుకు ప్రత్యేక గోదాముల సైతం నిర్మాణాలు చేపట్టారు. పచ్చి గడ్డిని సాగు చేసుకునేందుకు పొలం అందుబాటులో ఉన్నప్పటికీ నీటి సమస్య రోజురోజుకు తీవ్రమవుతుండడంతో పెంచిన గడ్డి సైతం నీరు లేక కళ్ళముందే ఎండ పోతున్న చేసేదేమీ లేక పచ్చి గడ్డి బదులు ఎండు గడ్డిని మేతగా వేస్తూ ఉండడంతో పాల ఉత్పత్తి కూడా రోజురోజుకు తగ్గిపోయే పరిస్థితిలో నెలకొన్నాయి. నెల రోజుల నుండి ట్యాంకర్లతో నీటిని తెచ్చుకునేందుకు అప్పులు చేయాల్సి వస్తుందని నీటి సరఫరా కోసం ఉన్న పశువుల్లో కొన్ని అమ్ముకొని మిగతా వాటిని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు మహిళలు కన్నీరు అవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తొలగించిన విద్యుత్ కనెక్షన్ ను పునరుద్ధరించి హాస్టల్లో ఏర్పడ్డ సమస్యలను పరిష్కరించి హాస్టల్ కు పూర్వం తీసుకురావాలని మహిళలు వేడుకుంటున్నారు. లేకపోతే ఉన్న పశువుల సైతం విక్రయించుకొని వెళ్లే పరిస్థితులు దాపరిస్తున్నాయని పేర్కొంటున్నారు.

తడకనపల్లె మహబూబ్ బాష

రోజు మూడు ట్రాక్టర్ల నీటిని సరఫరా చేస్తున్నానని వాటి విలువ 3600 ఖర్చు అవుతుంద ని నీటి కోసం ఇంత ఖర్చు పెట్టు కుని సాగు చేయడం భారంగా మారిందని వాపోయాడు.

గ్రామైక్య సంఘం లీడర్ జుబేదా : స్వయంకృషితో కష్టపడి జీవించి ఆదర్శంగా నిలుస్తున్నాడంతోనే గ్రామానికి పశువుల హాస్టల్ మంజూరు చేశారని, అయితే వాటి నిర్వహణ రోజురోజుకు భారమై శిధిలావస్థకు చేరుకునే పరిస్థితులు దాపరిచాయని మొదటి నుంచి నీటి కష్టాలు పశువులకు తప్పడం లేదని జిల్లా ఉన్నతాధికారులకు ప్రజాప్రతినిధులకు సమస్యలు విన్నవించిన చెవిటోని ముందు శంఖం ఊదినట్లు వ్యవహరిస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలం చెందారన్నారు.

పది పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల పట్టణ ప్రభుత్వ బాలికల హైస్కూల్, ఎస్పిజి స్కూల్ మొదలగు పదవ తరగతి పరీక్షా కేంద్రాలను నంద్యాల జిల్లా కలెక్టర్, ఎస్పి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పరిక్షా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన కట్టదిట్టమైన భద్రతా ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం కావడం జరిగింది. పరీక్షలలో ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరిని తనిఖీ (ఫ్రిస్కింగ్) చేసిన తర్వాతనే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించడం జరుగుతుంది. పరీక్షలకు వచ్చే సిబ్బంది అనగా టీచర్స్ నుండి చీఫ్ సూపరింటెండెంట్ వరకు ఎవరు పరీక్ష కేంద్రానికి సెల్ఫోన్ తీసుకొని రావద్దని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోనీ ప్రతి 10 వ తరగతి పరీక్ష కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద స్థానిక పోలీసులతో పాటు మహిళా పోలీసులు ఎస్ఐ, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారుల పర్యవేక్షణ జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని, కావున ప్రజలు ఎవ్వరూ పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల దూరంలో గుమికుడి ఉండరాదన్నారు.పరీక్షా కేంద్రానికి దగ్గరలో ఎటువంటి జిరాక్స్ సెంటర్స్ తెరవడానికి అనుమతి లేదు.పై నిబంధనలు ఎవ్వరు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

జమాఆతె ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో 'ఇఫ్తార్ మీట్'

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల జమాఆతె ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో స్థానిక క్యాంపస్ హైస్కూలు లో "ఇఫ్తార్ మీట్" ఏర్పాటు చేశారు. దైవభీతి, ఆకలి బాధలు ఆస్వాదించడమే రోజా పరమార్థమని, దైవ ప్రసన్నత కోసం ఓ విశ్వాసి ఉపవాసం పాటిస్తూ వేసవితాపంలో చుక్క నీరు ముట్టడని, దైవం తనను చూస్తున్నాడన్న భావన ఓ వ్యక్తి జీవితానికి అతను విధించుకున్న బౌండరి అని జమాఆతె ఇస్లామి నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్ వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చింతల మోహనరావు, కాంగ్రెస్ చింతలయ్య, ఏపి, తెలంగాణ క్రిష్టియన్స్ జేఏసి కన్వీనర్ ఫాస్టర్ మణ్యం జానయ్య, మాజీ కౌన్సిలర్ వెంకట సుబ్బయ్య, సిరి సూపర్ మార్కెట్ అధినేత సురేష్, జేఐహెచ్ జిల్లా బాధ్యులు జకరియా, దాయి ముహమ్మద్ ఫరూఖ్, క్యాంపస్ స్కూలు కరెస్పాండెన్స్ ఖలీల్, ఆసీఫ్, జానోజాగో మహబూబ్ బాషా, వెల్ఫేర్ పార్టీ అన్సార్, జమాత్ పెద్దలు సలీం, ముస్తఫా, జీలానీ, జైనుల్లా, అలీం, ఎస్ఐఒ,ఐవైయం నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఫాస్టర్ జానయ్య మాట్లాడుతూ ఈ ఇఫ్తార్ మీట్ లో తమను ఆహ్వానించి నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ క్రిష్టియానిటికి ఇస్లాంకు చాలా దగ్గరి పోలికలు ఉన్నాయని, ప్రవక్తలు, శాంతి, ఉపవాసాలు కొన్నింటిగా పేర్కొన్నారు. మాజీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రోజా గొప్పతనం తెలుసుకొనె భాగ్యం కలిగిందన్నారు. సిరి సురేష్ మాట్లాడుతూ తనకు పక్షవాతం లక్షణాలు కనిపిస్తే డాక్టర్ నమాజు చేయమన్నారని, ఆచరించి ఆరోగ్యంగా ఉన్నామన్నారు.

పెద్ద కొప్పెర్లలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మండల కేంద్రమైన కోవెలకుంట్ల పరిధిలోని పెద్దకొప్పెర్ల గ్రామాల్లో సోమవారం సిఐ జయచంద్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో గ్రామాల్లో వర్గ విభేదాలు, రాజకీయ కక్షలు లేకుండా ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలాగాలన్నారు. చిన్న చిన్న సమస్యలను పెంచుకొని కక్షలు పెట్టుకొని గొడవలకు పాల్పడకూడదని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలందరూ సమానంగా కలిసి మెలసి జీవించాలని సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. అంతే కాకుండా గ్రామాల్లో బెల్ట్ షాపులు, నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సీఐతో పాటు రేవనూరు ఎస్సై రామ్మోహన్‌రెడ్డి , సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన డీఎఫ్‌వో

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్ : సాధారణ బదిలీలో భాగంగా కర్నూలు జిల్లా అటవీశాఖాధికారి (డీఎఫ్‌వో)గా విధులు నిర్వహిన్న పి.శివశంకర్ రెడ్డి నంద్యాల జిల్లా డీఎఫ్‌వోగా బదిలీపై వచ్చారు. సోమవారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం డి. యఫ్.ఓ కార్యాలయంలో పదవి భాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా సిబ్బంది పుష్పగుచ్చలు అందచేసి అభినందనలు తెలిపారు. సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని డి.యఫ్.ఓ పి.శివ శంకర్ రెడ్డి తెలిపారు.

తెలుగు పరీక్ష ప్రశాంతం

విశాలాంధ్ర-రుద్రవరం: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలతో పాటు నరసాపురం లోని మార్తోమ ఉన్నత పాఠశాల కేంద్రాలలో సోమవారం ప్రారంభమైన పది తెలుగుపరీక్ష ప్రశాంతంగా జరిగిందని తహసిల్దారు మురళీమోహన్ తెలిపారు. సోమవారం ఆయన వివరాల మేరకు రుద్రవరం లోని ఉన్నత పాఠశాలలో 29 మంది విద్యార్థులు పదవ తరగతి తెలుగు పరీక్షకు 29 మంది గైర్హాజరు కాగా, నరసాపురం మార్తోమ ఉన్నత పాఠశాల కేంద్రంలో 21 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మొత్తం మండలం పరిధిలోని రెండు పరీక్ష కేంద్రాలకు గాను 50 మంది తెలుగు పరీక్షకు గ్హైజరయ్యారు కావడం జరిగిందని ఆయన తెలిపారు.

ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికే కవాతు

విశాలాంధ్ర- బనగానపల్లె: నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు, డోన్ డీఎస్పీ శ్రీ శ్రీనివాస రెడ్డి సూచనలతో బనగానపల్లె నియోజకవర్గానికి సంబందించి సోమవారం అసెంబ్లీ ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సెంట్రల్ ఆర్మ్ పోలీస్ పోర్స్ సిబ్బందితో కలిసి బనగానపల్లె టౌన్ సీఐ గంటా సుబ్బారావు, ఎస్సై పి రామిరెడ్డి మరియు సిబ్బందితో కలిసి బనగానపల్లె యుపిఎస్ పరిధిలోని యాగంటిపల్లె, సాదుకొట్టం, పాతపాడు, ఇల్లూరు కొత్తపేట గ్రామపంచాయతీ గ్రామాల నందు పోలీస్ కవాతు నిర్వహించి ప్రజలకు ఎన్నికల గురించి అవగాహన కార్యక్రమము నిర్వహించారు.అసిస్టెంట్ కమాండెంట్ విక్రమ్ కుమార్, బిఎస్ఎఫ్ సిబ్బంది 50 మంది పాల్గొన్నారు.

రామస్వామిరెడ్డి మృతికి ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర-చాగలమర్రి: మండలం లోని నగళ్ళపాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు రామస్వామి రెడ్డి (55) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సోమవారం గ్రామానికి చేరుకొని రామస్వామి రెడ్డి మృత దేహం పై పూలమాల వేసి నివాళులర్పించి, సంతాపం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి,రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,వైసిపి నాయకులు రాముడు,బ్రహ్మానందరెడ్డి,తదితరులు ఉన్నారు.

బీసీలకు న్యాయం జరగాలంటే టీడీపీ అధికారంలోనికి రావాలి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: రాష్ట్రంలో ఉన్న బీసీ సోదరులందరికీ న్యాయం జరగాలన్న వారి కుటుంబాలు జీవితాలు బాగుపడాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే అందరి జీవితాలు బాగుపడతాయని మండల టిడిపి అధ్యక్షుడు ఆమదాల మదిలేటి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కోవెలకుంట్ల టిడిపి కార్యాలయంలో బీ,సీ,ల ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని మండల టిడిపి అధ్యక్షుడు ఆమదాల మద్దిలేటి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి కోవెలకుంట్ల మండల టిడిపి నాయకులు జి ఉషనయ్య, వెలగటూరు ధనుంజయుడు, బాల చెన్నయ్య,వాల్మీకి రంగడు, వడ్డే శీను తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా ఉండి బనగానపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు రాష్ట్రం అన్ని విధాల బాగుపడాలన్న అప్పులు తీరాలన్న యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్న నిరుద్యోగ సమస్య తీరాలంటే పరిశ్రమలు రావాలని వారన్నారు అభివృద్ధి జరగాలన్న రాష్ట్రం బాగుపడాలన్న చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని వారన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వల్లంపాడు సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, సాహెబ్ భాష టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలి- గిత్త జయసూర్య

విశాలాంధ్ర-నందికొట్కూరు: రాష్ట్రంలో ఉన్నటువంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం కావాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య అన్నారు. సోమవారం నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ముస్లిం మరియు ఎస్సీ కాలోనిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం స్థానిక నాయకులతో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జయసూర్య కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మానిఫెస్టో గురించి ప్రజలకు వివరించి తెలియజేయడం జరిగింది. రేపు జరగబోయే ఎలక్షన్లలో టిడిపిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాండ్ర రత్నాకర్‌రెడ్డి, సున్నంపల్లి వెంకయేశ్వర్లు,మాండ్ర పురుషోత్తంరెడ్డి, చిన్న నాగలక్ష్మయ్య, కురువ పెద్దరాజు, కురువ చిన్న రాజు, కరువ వెంకటేశ్వర్లు, మాబాష, మావలి, మహబూబ్ బాష,హసీన్ బాష,రఫీ,గిత్త గాంధీ, గిత్త ప్రతాప్,మాజీ ఎంపీటీసీ నాగేంద్ర, దాసరి శ్రీరాములు,బిజ్జారపు ప్రకాశం,ఆలేటి నాగేశ్వరావు, సుబ్బన్న,అడ్డాకుల వెంకటేశ్వర్లు, దాసరి మద్దిలేటి,గిత్త నాగరాజు,సాంబ శివుడు, తిరుపతయ్య, బాలకృష్ణ, బాలరాజు, మహేష్, కురుమన్న, బాలస్వామి, రామచంద్రుడు, ముస్లిం ఎస్సీ బీసీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పగడ్బందీగా అమలు చేస్తాం

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ : సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పగడ్బందీగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మండల అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరమణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిర్వహణ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సచివాలయాలు ప్రభుత్వ ప్రభుతేతర కార్యాలయంలో ఉన్న రాజకీయ, పార్టీలకు చెందిన బ్యానర్లు, స్టిక్కర్లు, ఫోటోలు జెండాలను తొలగించాలన్నారు. అలాగే గ్రామాల్లో ముఖ్య కూడాల్లలో ఉన్న రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకుల ఫ్లెక్సీలు, జెండాలను తొలగించాలన్నారు. నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని ఎలక్ట్రోరల్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురాం, డిప్యూటీ తహసిల్దార్ తులసికృష్ణ, ఆర్ఐ సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

బాబును విస్మరించే అర్హత ఎమ్మెల్సీకి లేదు

విశాలాంధ్ర - నంద్యాల: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్సీ ఇస్సాక్ భాషకు లేదని నంద్యాల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఖలీల్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖలీల్ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలోనే రాష్ట్రాభివృద్ధి చేశారన్నారు. ముస్లింలు రాజకీయంగా, ఆర్థికంగా ఆదుకున్న బాబుని, వారిని విమర్శించే అర్హత ఎమ్మెల్సీ ఇస్సాక్ భాషకు లేదన్నారు. ఎమ్మెల్సీ ఇస్సాక్ భాష 2014 కు ముందు కాంగ్రెస్ లో ఉన్నారని, 2014 తర్వాత తెలుగుదేశంలో పార్టీలో చేరినప్పుడు చంద్రబాబు నాయుడు గురించి మీకు తెలియదా అని ప్రశ్నించారు. తర్వాత 2017 లో వైఎస్ఆర్సిపిలో చేరారని ఇలా మీరు ఇష్టం వచ్చినట్లు పార్టీలు మారుతున్నారన్నారు.ఎమ్మెల్సీ ఇస్సాక్ భాష అధికారం కోసం ఎన్ని పార్టీలైనా మారుతారన్నారు. ఇంకొకసారి తెలుగుదేశం పార్టీని గానీ, చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు గురించి గానీ మాట్లాడితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

విశాలాంధ్ర-కొత్తపల్లి : మండలంలో సోమవారం మొదలైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రమైన కొత్తపల్లి లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోకవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలు జరిగాయి. ఈ పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ రామసుబ్బయ్య ఎస్సార్ బీసీ స్పెషల్ డిప్యూటీ తహశీల్దార్ ధర్మేంద్ర ఫణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి గోకవరం గ్రామాల్లో ఉన్న పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కావలసిన అన్ని ఏర్పాట్లతో పాటు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరుగుతున్నాయన్నారు.

ఉయ్యాలవాడ : మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు తొలిరోజు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మొదటిరోజు తెలుగు పరీక్షకు స్థానిక మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 249 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా 235 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని చీఫ్ సూపర్వైజర్ వెంకట శకుంతల తెలిపారు. ఉదయం 9:30 గంటలకు పరీక్షలు మొదలుకాగా పలు గ్రామాల నుండి రవాణా సౌకర్యం లేకపోవడంతో తల్లిదండ్రులే సొంత వాహనాలపై విద్యార్థులను పరీక్షా కేంద్రానికి తీసుకుని వచ్చారు.



జగజ్జనని అమ్మవారికి క్షీరాభిషేకం...

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్ : నంద్యాల పట్టణంలోని ఆత్మకూరు బస్టాండు సమీపం లో నున్న శ్రీ జగజ్జనని మాత అమ్మవారికి సామూహిక కలశ లతో క్షీరాభిషేకం నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు పుల్లయ్య తెలిపారు. సోమవారం జగజ్జనని మాత పంచదశ వేడుకలను పురస్కరించుకొని రెండు రోజులపాటు ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పుల్లయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో నెలకొన్న జగజ్జనని మాత ఆలయము ప్రపంచంలోనే రెండవ ఆలయంగా ప్రసిద్ధి చెందిందన్నారు. రెండు రోజులపాటు జరిగిన వేడుకలకు నంద్యాల పట్టణ ప్రజలతో పాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని నేతితో దీపాలు వెలిగించి అర్చకులతో తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగిందన్నారు. జగజ్జనని మాతకు ప్రతి సంవత్సరం కార్తీకమాసము, శ్రావణ మాసలతోపాటు ప్రతివారం మంగళ, శుక్రవారల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేడుకలకు మహిళా భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని పూజ నిర్వహించారన్నారు.

ప్రజాగళం ఘన విజయం కూటమిదే అధికారం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవెలకుంట్లలో సోమవారం తెలుగుదేశం పార్టీ నిర్వహించిన బాబు సూపర్ 6 కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ జగన్ రెడ్డి అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆంధ్రప్రదేశ్ మొత్తం నిర్ణయించుకుంది. వైకాపా ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజాగళం సభకు లక్షల్లో జనం వచ్చి తమ మద్దతు తెలిపారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు.జగన్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి ప్రజలే దించుతారన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది. జగన్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని అందరికి అర్థమైంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును 72% పూర్తి చేస్తే 2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ ను అడ్డుకుంది. వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ అధ్వాన్నంగా మారాయి. జగన్ పాలన ఆర్థిక దుర్వినియోగం, అవినీతిలకు మారుపేరుగా మారింది. కలెక్టరేట్ కార్యాలయాలు, రైతు బజార్ భవనాలు, ప్రభుత్వ కళాశాలలతో సహా అనేక ప్రభుత్వ ఆస్తులను జగన్ ప్రభుత్వం తనఖా పెట్టిందన్నారు. రాబోయె ఎన్నికల్లో టీడీపీ జనసేన భాజపా కూటమి ఘన విజయం సాధిస్తుందన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా: మండల కేంద్రంలోని పరీక్ష కేంద్రాలు మూడు సెంటర్లను ఏర్పాటు చేశారు. డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠ శాల, మోడల్‌స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షలు మొదటిరోజు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. తెలుగు పరీక్షకు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 135 మంది హాజరు కావలసి ఉండగా 127 మంది హాజరయ్యారని, 8 మంది విద్యార్థులు హాజరు కాలేదని ఎగ్జామ్ చీఫ్ సూపర్వైజర్ మూర్తి తెలిపారు. మోడల్ పాఠశాలలో 189 మంది విద్యార్థులు హాజరు కావాల్సిందిగా 168 మంది విద్యార్థులు హాజరు అయ్యారని 21 మంది విద్యార్థులు హాజరు కాలేదని ఎగ్జామ్ చీఫ్ పుల్లారెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ హై స్కూల్లో 139 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 122 మంది హాజరయ్యారని 17 మంది విద్యార్థులు హాజరు కాలేదని తెలిపారు.

ఇంటర్ స్పాట్ వ్యాల్యూషన్

విశాలాంధ్ర -కర్నూలు ఎడ్యుకేషన్ : స్థానిక టౌన్ మోడల్ స్కూల్ పరిధిలో ఇంటర్మీడియట్ స్పాట్ వ్యాల్యూషన్ నిర్వహిస్తున్నట్లు ఆర్ఐవో గురువేశెట్టి సోమవారం ఓ ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష పేపర్లను సబ్జెక్ట్ ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్, సివిక్స్, తెలుగు, హిందీ, ఉర్దూ, అరబిక్, కన్నడ, పర్షియన్, తదితర పేపర్లను గవర్నమెంట్, ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్స్ 420 మందికి గాను 294 మంది వచ్చి ఆర్ఐఓ ఆఫీసులో రిపోర్ట్ చేయడం జరిగింది. మిగతా వాళ్ల రాకపోతే వారికి ప్రతిరోజు వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తున్నట్లు ఆర్ఐఓ తెలిపారు.